# పరిశుద్ధుడు

## (The Saint)

**పాఠ్యోద్దేశం** : పరిశుద్ధ పరచబడుట అనే బోధను బయలు పరచటం మరియు ఈ ఉపదేశం, దానితోపాటు నీతిమంతులుగా తీర్చబడుట అనే బోధ తిరిగి జన్మించిన వారికి జీవం అనుగ్రహిస్తా యని చూపించుట.

## ఉపోద్ఘాతం

దేవునితో మన భావి సంబంధానికి పరిశుద్ధపరచ బడుట అనే బోధను పఠించటం, అలాగే, ఆచరించటం అత్యంత అవసరం. "అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడ డని" హెబ్రీ గ్రంథకర్త చెప్పాడు (హెబ్రీ. 12:14). యేసుక్రీస్తు యొక్క ఉపదేశాల్ని అనుసరించటం ద్వారా పరిశుద్ధత అంటే ఆత్మీయ పెరుగుదల సాధింపబడుతుంది. క్రీస్తు బోధలు ఉపదేశింపబడటం మాత్రమేకాక, ఆయన జీవితం ద్వారా మాదిరిగా చూపింపబడ్డాయి. "సత్యమందు వారిని ప్రతిష్టచేయుము. నీవాక్యమే సత్యము" (యోహాను 17:17).

పెద్దల అర్హతలను గూర్చి పౌలు తీతుకు ఇచ్చిన హెచ్చరికలో "డిడాఖే" అనే గ్రీకుపదం ఉపదేశం అని తర్జుమా చేయబడింది. "తాను హితబోధ విషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడు వారి మాట ఖండించుటకును శక్తిగల వాడగునట్లు, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొను వాడునై యుండవలెను" (తీతు 1:9). అని పౌలు తీతును హెచ్చరించాడు. కొండమీద యేసు చేసిన ప్రసంగం విషయంలో ప్రజల యొక్క ప్రతిస్పందనను గూర్చి మత్తయి చెప్పినవాఖ్యానంలో కూడా "డిడాఖే" అనే మాట "బోధ" అని తుర్జుమా చేయబడింది. యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడినారు (మత్తయి 7:28). 1 తిమోతి 5:17లో పౌలు "డిడాస్కాలియా" అనే మాట వాడాడు. దానిభావం ఉపదేశసారం. "బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మా నమునకు పాత్రులనుగా ఎంచవలెను" 1 తిమోతి. 5:17. తెలుగు బైబిలులో "వాక్య మందును, ఉపదేశమందును ప్రయాసపడువారు" అను మాటలను వాడారు. 2 తిమోతి 3:16,17లో ఇదే మాట వాడబడింది. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్య మునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము, **ఉపదేశించుటకును**, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయు టకును ప్రయోజనకరమైయున్నది."

ఈ భాగమందు మొదటి పాఠంలో మానవాళికి అందుబాటులో ఉన్న రెండు యుగములు అనే ఉపదేశాన్ని గూర్చి నేర్చుకొన్నాం. రెండవ పాఠంలో నూతన జన్మఅనే ఉపదేశమును గూర్చియు, మూడవ పాఠంలో విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అనే బోధను గూర్చియు నేర్చుకొన్నాం. ఈ పాఠములో పరిశుద్ధపరచబడుట అను బోధను పఠించుదము. ఈ క్రింది లేఖనంలో ఈ నాలుగు ఉపదేశాల ఫలితాన్ని అపొస్తలుడైన పౌలు తెలియజేస్తున్నాడు.

> *అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు. --అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను.* 1 కొరింథీ. 1:30, 31

ఈ సిద్ధాంతములలోని శక్తులు మరియు వారి విధేయత కొరింథీయులను క్రీస్తులోనికి తెచ్చి, నీతిని, పరిశుద్ధతను, విమోచనను వారికి అనుగ్రహించాయి (రోమా 6:17). అది ఎలా జరిగిందో ఈ క్రింది లేఖనంలో చూపింపబడింది.

> *మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.*
> *1 కొరింథీ. 6:11*

ఈ విధముగా కొరింథీ క్రైస్తవులు క్రీస్తు శరీరమందలి ఒక భాగముగా మారిరి (1 కొరింథీ. 12:12,13). నీతిలోను మరియు పరిశుద్ధతలోను మన ఆత్మీయ ఎదుగు దల కొరకు దేవుని కృప చేత "క్రీస్తునందు" అనే పరిధి అనుగ్రహించబడింది. విధేయు లైన విశ్వాసుల కొరకు ఇది దేవునితో మనకు సమాధానమును సమకూర్చెను (2 కొరింథీ. 5:17-19). సమాధానపరచటం అనగా అర్థమేమిటంటే, అంతస్థు మార్పు లేదా సంబంధ మార్పు (గలతీ. 4:7). ఈ బోధలను అనుసరించినప్పుడు ఇవి ఆత్మీయ పెరుగుదలను అంటే నీతి, పరిశుద్ధత అనేవాటిని సాధిస్తాయి. అలాగే దేవునికి విధేయు లైన విశ్వాసులకు గల సంబంధం విషయములో అవి తక్షణ మార్పులను కూడా సాధిస్తాయి. నూతనజన్మ అనే ప్రక్రియ తక్షణ విమోచనను సాధించునట్లే, దేవునితోను, మనతోను అనుకూల సంబంధం కలిగి ఉండటానికి త్వరితంగా పనిచేసే ఇతర ఉప దేశాలు కూడా ఉన్నాయి. నీతిమంతులుగ తీర్చబడుట అనే ఉపదేశం మనకు తక్షణమే నీతి మత్వమును అనుగ్రహించింది. మనము పరిశుద్ధులమగుటకు కృషి చేయు చుండగనే ఎట్లు పరిశుద్ధులం కాగలమో ఈ పాఠంలో చూస్తాం. పరిశుద్ధులు అనబడే స్థితిని ఈ బోధ మనకిస్తుంది.

ఈ ఉపదేశములను మనము వేరువేరుగా బోధించుటకు ప్రయత్నించుచున్నను అవన్నీ కలిసే ఏకముగా పనిచేస్తాయని మనం గ్రహింపవలసి ఉంది. వాటిలో ఏ ఒక్కదాని ఫలితాన్ని అయినా ఉపదేశములన్నీ కలిసి ఏకంగా పని చేసినందున కలిగిన ఫలితంగా ఆలోచింపవలసి

ఉంటుంది. ఉదాహరణకు --రోమా. 5:18లో ప్రస్తావించ బడిన "వరముగా నీయబడిన జీవము" 1 కొరింథీ. 1:30లో చెప్పబడిన నాల్గింటి మొత్తము యొక్క ఫలితమై ఉంది.

## పాఠము

## పరిశుద్ధపరచబడుట అను పదము యొక్క అభ్యాసము

## (A Word Study of Sanctification)

"పరిశుద్ధత," "పరిశుద్ధపరచబడుట" అనే రెండు మాటలును "హేగియాస్మోస్" అనే గ్రీకుపదం నుండి తర్జుమా చేయబడినవని మనం గమనింపవలసి ఉంది. ఆలాగే "పరిశుద్ధుడు." "పరిశుద్ధమైన" అనుమాటలు "హేగియాస్" అనే గ్రీకుపదము నుండి తర్జుమా చేయబడినవి. మాటలు ఒక భావాన్ని తెలిపే సామాన్య సంకేతాలు. అని మనం మరువరాదు. మరోవిధంగా చెప్పాలంటే, ఒక వాక్యంలో రచయిత ఏ భావంతో ఒక మాటను వాడినాడో అదే భావంతో ఆ మాటను అర్థం చేసుకోవాలి. తత్ఫలితంగా, "పరిశుద్ధత," "పరిశుద్ధుడు" అనే మాటల భావాన్ని నిర్ణయించటానికి ముందు ఈ మాటలు దేవునివాక్యంలో వాడబడిన వివిధ సందర్భములను ఆలోచింప గోరుతున్నాం.

2 థెస్స. 2:13లో పరిశుద్ధాత్మ ద్వారా దేవుని కొరకు ప్రత్యేకంపబడిన జీవితాన్ని తెలియజేయటానికి "పరిశుద్ధ పరచబడుట" అనేమాట వాడబడింది. ఆత్మీయ మర ణము నుండి ఆత్మీయ జీవితము లోనికి పెరుగుట ద్వారా ఇది సంభవిస్తుంది. పరిశుద్ధపరచబడుట ద్వారానే రక్షణ. అనగా దేవుని నిమిత్తమై లోకం నుండి ప్రత్యేకింప బడినవారముగా మనం తీర్పుతీర్చబడినయెడల రక్షణ మనదౌతుంది. పరిశుద్ధత అనేమాట 1 కొరింథీ. 1:30లో కూడ ఇదే విధానంలో వాడబడింది. దేవుడు కోరేజీవన విధానం ఒకటి ఉంది. ఆ విధానంలో మనం నడుచుకొనుచున్నట్లు కనుగొనబడవలసినవారమై ఉన్నాం. ఈ ఆలోచన 1 థెస్స. 4:3; 4:7; రోమా. 6:19,22లలో పరిశ ద్ధపరచబడుట అన్న మాటచేత తెలియజేయబడింది.

క్రీస్తునందును, ఆయన ఉపదేశముల యందును మనం విశ్వాసము కలిగి ఉంటే దేవునితో ఒక విధమైన సంబంధంలోనికి మనం ప్రవేశిస్తాము. అపొస్తలుల కార్యములు 26:18లోను 1 కొరింథీ. 6:11లోను ఆ సంబంధం పరిశుద్ధపరచబడుట అని వర్ణింపబడింది. తత్ఫలితముగా, క్రైస్తవులు క్రొత్తజన్మ అనంతరం వెంటనే పరిశుద్ధులవుతారు. బహుశ, పై లేఖనములు వాటి సందర్భాను సారంగా మనం నేర్చుకొన్న ప్పుడు పరిశుద్ధపరచబడుట అనే మాట వాడబడిన రీతిని బాగుగా అభినందించగలం.

## పరిశుద్ధత యొక్క ప్రక్రియ

## (The Process of Holiness)

పరిశుద్ధ పరచబడుట అనేమాట అనేక వచనములలో వాడబడటం మనము చూసాము ఆత్మీయ పెరుగుదలను తెలియజేయటానికే అవన్నీ వాడబడినవి. ఉదా: రోమా. 6:17-23లో పాపమునకు దాసుడై ఉండిన ఒకడు బాప్తిస్మమునకు సంబం ధించిన బోధకు విధేయుడై పాపము నుండి విమోచింపబడి దేవుని నీతికి దాసుడౌతాడు అని మనం చూస్తాం. దాని ఫలితమే పరిశుద్ధత లేక నూతన జీవన విధానం. పరిశుద్ధతకు నడిపించిన సంఘటనల పరంపరలో మానవుని పాత్ర ఏమంటే అతడు వినిన ఉపదేశానికి అతడు విధేయుడు కావటమే. అది హృదయములో నుండి వచ్చే విధేయత. అనగా, అదియొక భావోద్రేకమైన అనుభూతి. ఏలయనగా విశ్వాసము ద్వారా అతడు కొన్ని మంచి విషయాలను చూస్తున్నాడు. తాను పాపానికి దాసుడని అతడు చూచినాడు. అలాగే, దేవునికి దాసుడై పాపంనుండి ఎలా విడుదల పొంద గలడో కూడా అతడు గ్రహించినాడు. వైఖరిలో ఈ మార్పు లేక మారుమనస్సుతనను సరియైన మార్గమునందు నిలిపింది. అదే పరిశుద్ధ పరచబడు విధానం. అతడు ఇప్పుడు ఆత్మీయంగా పెరుగగలడు దాని అంతం నిత్యజీవము.

అతడు సంపూర్ణంగా పెరుగ లేదని మనం మరువరాదు. అయితే సక్రమంగా అతడు పెరుగుచున్నాడు. అతడు క్రీస్తు సారూప్యములోనికి మార్చబడుచున్నాడు. దేవుడు తనను సృజించుటలోని అసలు ఉద్దేశం అదే (రోమా. 8:28, 30). ఆత్మీ యముగా పెరుగుటను గూర్చిన బోధ ఇది. ఇదియే పరిశుద్ధపరచబడుట అనే బోధ. అతడు లేక మనం విశ్వాసంగల క్రైస్తవులమైతే దేవుని నీతికి దాసులం. ఆత్మీయ పెరుగుదలలో మానవుని పాత్రను మనం చర్చించునపుడు దేవుని నీతి విషయంలో అతని వైఖరి ముఖ్య విషయమై ఉంది.

## పరిశుద్ధునిగా ఉండు స్థితి

## (The State of Being a Saint)

పరిశుద్ధత విషయంలో "కొనసాగే విధానం" మరికొంత తెలిసికోటానికి పూర్వం మన యొక్క ఆత్మీయ పెరుగుదల సంభవించుచుండగనే క్రైస్తవులమైన మనం పరిశుద్ధులగుటకు అనుమతినిచ్చు ఒక ఉపదేశం కూడ కలదని మనం ఆలోచించుదాం. నీతిమత్త్వము అనే మన పాఠం నుండి మనం జ్ఞాపకం చేసుకొనవలసినదేమంటే, ఒకడు అవినీతి ప్రవర్తన నుండి మార్పుచెంది ఎక్కువగా నీతిమంతుడు కావటానికి "కొనసాగే విధానము" ఉంది. దీని భావమేమంటే ఇతరులతో మనం వ్యవహరించునప్పుడు తక్కువ పాళ్లలో అన్యాయస్థులమును, ఎక్కువగా న్యాయవంతులము

కాగలం. అలాగే, క్రైస్తవుడు యేసుక్రీస్తు రక్తము నందు విశ్వాసము ద్వారా నడచుకొనునప్పుడు దేవుడు అతనికి "నీతి" అనే వరమును ఇస్తాడు (రోమా. 5:17). క్రీస్తు నీతిమంతుడై ఉన్నట్లు మనల్ని కూడా దేవుడు నీతిమంతులుగా ఎంచుతాడు (1 యోహాను 3:7). **విశ్వాసులైన క్రైస్తవులుగా అభివృద్ధి కోసం మనం కృషిచేయుచుండగనే నీతిమంతులుగా తీర్చబడు దుము.** అదే విధంగా మనం ఆయన వలే సంపూర్ణ పరిశుద్ధులము కాక పూర్వమే దేవుడు మనల్ని పరిశుద్ధులుగా చూచుచున్నాడు (1 పేతురు 1:16). "మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమును అయి ఉండవలెనని జగత్తు పునాదివేయ బడక మునుపే ప్రేమచేత దేవుడు మనలను ఏర్పరచుకొనెను"ని పౌలు చెప్పియున్నాడు (ఎఫెసీ. 1:4-6). దేవుని యెదుట ఇప్పుడు మనం పరిశుద్ధులముగా, నిర్దోషులముగా ఉన్నామా లేక కేవలం అదే మార్గములో పోరాడుచు "కొన్నింటిని జయిస్తూ మరి కొన్నింటిని పోగొట్టుకొంటూ" ఉన్నామా? అయితే, మనం అభివృద్ధిని కనుపరచు చున్నామా లేక రెండునూ సాధ్యమేనా? రెండునూ సాధ్యం కావటం మాత్రమే కాదు గాని మారుమనస్సు పొంది విశ్వాసిగా ఉన్న దేవుని కుమారునికి అది ఒక వాస్తవం.

ఇప్పుడు మనం కొలొస్సయ పట్టణంలో ఉన్న పరిశుద్ధులను పరీక్షించి, కొన్ని తీవ్రమైన గుణదోషములను కలిగివుండి కూడ వారు పరిశుద్ధులనీ, విశ్వాసులైన సహోదరులనియు ఎట్లు పిలువబడిరో పరిశీలించుదాం. ఈ క్రింది వచనాలలో మొదటి వచనంలో పౌలు కొలొస్సయలోని క్రైస్తవులను పరిశుద్ధులుగా గుర్తించాడు. ఆలాగే రెండవ వచనంలో పరిశుద్ధం కాని కొన్ని వ్యక్తిత్వ లోపాలు వారికున్నట్లు కూడా గుర్తించాడు.

> *కొలొస్సయిలో ఉన్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తునందు విశ్వాసులైన సహోదరులకు, దేవుని చిత్తమువలన క్రీస్తుయేసు అపొస్తలుడైన పౌలును సహోదరుడైన తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది. మన తండ్రియైన దేవుని నుండి కృపయు సమాధానమును మీకు కలుగును గాక.*
>
> *కొలొస్స. 1:1,2*

> *ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు. కొలొస్స. 3:8-10*

ఈ క్రైస్తవులు దేవుని చేత ఏర్పరచబడినవారు, ప్రియులు, పరిశుద్ధులు. "అయితే, వారు మన పరలోకపు తండ్రి అంతటి పరిశుద్ధులు కారు" (మత్తయి 5:48;1 పేతురు 2:4-10). కొలొస్సయులు అభివృద్ధిచెందుచుండగా సంభవించిన పరిశుద్ధత మరియు పరిశుద్ధులుగా నిలిపే ఒక స్థితికి సంబంధించిన ఒక ఉపదేశం పని చేసినదని మనం సంక్షేపించవచ్చు. మనం రెండవ మారు జన్మించిన సమయమందే పరిశుద్ధులమవు దుము అనేది ఒక వాస్తవం. ఇదేమాటను ఇలాగే చెప్పు లేఖనాల్ని మనం కనుగొన సమర్థులం కాదు కానీ, అట్టి స్థితి ఉన్నదని మనమెరుగు దుము. ఎందుకంటే కోపం, ఆగ్రహం అనే మొదలగు వాటితో ఇంకనూ సమస్య కలిగి ఉన్న కొలొస్సలో వున్న సహోదరులను అపొస్తలుడైన పౌలు పరిశుద్ధులని పిలిచాడు. మనం ఆత్మీయ మరణం అనబడే ప్రాచీన జీవితవిధానాన్ని "విసర్జించుచుండగను," నవీన స్వభావాన్ని "ధరించు కొనుచుండగను" పరిశుద్ధులమగు ఒక మార్గము కలదని మనమెరుగుదుము. ఏలయనగా, అది కొలొస్సలోనున్న సహోదరులకు సాధ్యమయింది.

ఆలాగుననే, "క్రీస్తుయేసు నందు పరిశుద్ధపరచ బడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన" వారని కొరింథీయులను పౌలు పిలిచాడు. వీరు కూడా మనం ఆలోచిస్తున్న బోధ పనిచేసే విధానానికి మరో మంచి ఉదాహరణ, అయిన ప్పటికీ, వారిలో తీవ్ర సమస్యలున్నాయి. (1 కొరింథీ. 1:2). ఊహ ద్వారా మనము ఈ ఉపదేశమును వివరించినప్పటికినీ, నూతన జన్మ ఫలితంగా వెంటనే పరిశుద్ధుల మగుట సాధ్యమేనని మనం గ్రహించాలి. దేవుడు పాపులను తమ పాపము నుండి వేరుపరచినప్పుడే తన సంఘములో లేక పరిశుద్ధపరచబడిన వారిలో చేర్చుట ద్వారా లోకం నుండి వేరుచేస్తాడు (అపొ. కార్య. 2:38, 47). ప్రాథమికముగా పరిశుద్ధుడు అనే మాట యొక్క భావం **ప్రత్యేకించుటే.** పౌలుకప్పగింపబడిన పనిలోని అసలు విషయాన్ని పరిశు ద్ధపరచబడిన వారు అనుభవించుచుండినట్లే అన్య జనులకును ఈ దీవెన అను గ్రహించునని ఈ క్రింది లేఖనంలో మనకు అర్థమవుతుంది.

> *నీవు లేచి నీ పాదములు మోపి నిలువుము నేను ఈ ప్రజల వలనను అన్యజనుల వలనను హాని కలుగకుండా నిన్ను కాపాడెదను వారు చీకటిలోనుండి వెలుగులోనికిని సాతాను అధికారమునుండి దేవుని వైపుకును తిరిగి, నా యందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను.*
>
> *అపొ. కార్య. 26:18*

## విశ్వాసి యొక్క పాత్ర

## (The Believers Part)

ఈ ఉపదేశములన్నింటిలో దేవుని ప్రమేయమున్నది. అంతే కాదు, వాటిలో అనేకమైన వాటి యందు మానవుడికినీ ప్రమేయముంది. **మానవునిచే కోరబడునది ఒకటి వుంది.** అది దీవెనను సంపాదించగలిగేది కాదు. ఎందుకంటే, దేవుని దీవెనలు కృపచేతనైనట్టివి. అయినను మానవుడు కొంత వరకు ప్రతి స్పందింపవలసివుంది. పరిశుద్ధులుగ మనల్ని చేసే ఉపదేశంలో మానవుని బాధ్యత ఏమి? దేవుని నీతి విష యములో మానవుని వైఖరి మానవుని పాత్రయని ఉ పకల్పన ద్వారా మరలా మనం చెప్పవచ్చును. "పరిశుద్ధులుగా" చేయు ప్రక్రియలో క్రైస్తవుని

పాత్రను గూర్చి లేఖనములు స్పష్టంగా చెప్పుచున్నవి. ఈ క్రింది లేఖనాన్ని ఆలోచింపుము. "... అలాగే పరిశుద్ధత కలుగటకై ఇప్పుడు మీ అవయవములను నీతికి దాసులుగ అప్పగించుడి" (రోమా. 6:19). ఆలాగుననే, "అయినను ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము దాని అంతము నిత్యజీవము" అని చదువ గలము (రోమా. 6:22). సందేహం లేదు, ఈ లేఖన భాగ ముల సందర్భములో గ్రంథకర్త పరిశుద్ధపరచబడుట యొక్క ప్రక్రియను మనస్సులో కలిగియున్నాడు, కాని ప్రక్రియలో ఇవ్వబడిన ప్రతి విషయమునొద్ద పరిశుద్ధునిగా ఉండు స్థితి ఖచ్చితమైనది. ఇది క్రైస్తవుని అతి ప్రాముఖ్యమైన లక్షణమైయున్నది. దేవుని నీతికి మనం తప్పక దాసులైయుండు లక్షణమును కలిగియుండవలెను. ఇది మన ఆత్మీయ ఎదుగుదల ప్రక్రియలో మన భాగమైయున్నది. అదే సమయంలో, పరిశు ద్ధునిగా ఉండు స్థితియు కూడా మన భాగమైయున్నది.

"కోడి తన పిల్లలను రెక్కల క్రింద కేలాగు చేర్చుకొనునో" అలాగుననే యేసు యెరూషలేము నంతటిని చేర్చుకొనగోరెను కానీ, వారు అందుకాయనను అనుమతించ లేదు (మత్తయి 23:37). దేవుని నీతికి మనం లోబడినపుడే ఆయన మనల్ని తన సహవాసములోనికి చేర్చుకొంటాడు. మారుమనస్సు పొందిన విశ్వాసులు ప్రత్యేకింప బడిన దేవుని కుమారులు. మన క్రొత్తజన్మ యొక్క ప్రక్రియలో మన మారుమనస్సు నందు మొదటిగా ఈ లక్షణం కనబడుతుంది. దూరస్థుడైన ఒక పాపి యొక్క మారుమనస్సు పొందిన వైఖరి దేవుని నీతికి దాసునిగా ఉండుటకు ఇష్టపడే వైఖరిగా ఉండవలెను. బాప్తిస్మంలో మనం కడుగబడుటకు ముందు దేవుడు ఈ వైఖరిని మనలో చూస్తాడు. ఈ వైఖరిని ఆయన చూచినవెంటనే మనల్ని ప్రత్యేకిస్తాడు. దేవుని పిలుపును బట్టి మనం పరిశుద్ధులం. "కొనసాగించే పరిశుద్ధత"లో మనం ఉండినందున "పరిశుద్ధులు అనేస్థితి" మనకు బహూకరించబడుతుంది.

నమ్మబడునట్లు ఉపదేశము బోధింపబడాలి. క్రీస్తులోని ఆత్మసంబంధమైన ఆశీర్వాదము లన్నియు ఉపదేశములుగ బోధింపబడాలి. విశ్వాసులైన వారికి అవి నిరీక్షింపబడు వాటి నిజస్వరూపమవుతాయి. ప్రజలు మారుమనస్సు పొందునట్లు బోధించాలి. "మీరు మారుమనస్సు పొందని యెడల మీరుందరు ఆలాగే నశింతురు" అని యేసు చెప్పాడు (లూకా 13:3). బాప్తిస్మమునకు ముందు కనుబరచిన మారు మనస్సులోని వైఖరి బాప్తిస్మమునకు తదుపరి కూడ కొనసాగిస్తాం. బాప్తిస్మము నకు ముందు దేవుని క్రొత్తనిబంధనను అంగీకరించాము, అలాగుననే, బాప్తిస్మం తరువాత కూడ దానిని అంగీకరించుచునే ఉంటాము. దానికి మనం దాసులం. దేవుని క్రొత్త నిబంధన విషయంలో మారుమనస్సుగల హృదయాన్ని, మనస్సును మనం కలిగి ఉండాలి (హెబ్రీ. 8:10). "పరిశుద్ధుడుగ ఉండు స్థితికి" సంబంధించిన ఉపదేశంలో మానవుని పాత్ర ఈలాంటి వైఖరే. పరిశుద్ధజనముగా చూచుటే దేవుని పాత్రయై ఉంది (1 యోహాను 1:5,6).

## మరల, పరిశుద్ధత యొక్క ప్రక్రియ

## (Again, the Process of Holiness)

దేవుని క్రొత్త నిబంధనను అంగీకరిస్తే కలిగే ఫలితం ఏమిటి? పరిశుద్ధపరచబడుట అనే ప్రక్రియలో "**కొనసాగించే విధానాని**"కి మనమిప్పుడు తిరిగి వస్తున్నాం. అయినప్ప టికినీ, దేవుని కన్నుల ఎదుట మనం పరిశుద్ధులమని ఎరుగుట ఆత్మీయ జీవితములో అభివృద్ధి చెందటానికి అత్యంత అవసరం. మన మెట్టివారమై ఉండాలనుకుంటామో దానికి మించి పెరుగలేము మరియు దేవుడు ప్రకటించిన దానికంటే అధికంగా మనలను గూర్చి మనం తలంచలేం. మనం పాపులమని దేవుడు చెబితే మనం పాపులమే, ఆలాగే, ఆయన మనల్ని పరిశుద్ధులూ, నిర్దోషులూనైన దేవుని దత్తపుత్రులంటే మనం దేవుని కుమారులమే. మనం పరిశుద్ధపరచబడు ప్రక్రియలో దేవుని రాజ్యపు సమాజము సంస్కృతిలోనికి "సాంఘీకీకరణ" చెందు ప్రక్రియకు గుర్తింపు అనేది చాలముఖ్యం.

దేవుడు మనకు అనుగ్రహించిన ఈ **క్రొత్త గుర్తింపునకు విలీనీ కరణం చెందుతూ** ఉండగా దేవుని కుమారులమనే గుర్తింపు పొందిన మనం దేవుని కుమారునివలే ప్రవర్తించుటకు ఆరంభిస్తాము. క్రైస్తవులు ఆయన వలే ఆలోచించుటకు, ఆత్మీయంగా పెరగటానికి ఆరంభిస్తారు. మనతో ఉండుటకు పరిశుద్ధాత్మను దేవుడు అనుగ్రహించు టకు ఒక కారణం ఇదే. మనం దేవుని కుమారుల మని మనమెరగుదుము (రోమా. 8:16). ఆత్మీయ పెరుగుదల విషయంలో రాబోయే పాఠాల్లో లోతుగా వెళ్లుదము. అయితే, మన హృదయాలలో, మనస్సులలో దేవుని నియమాలను వ్రాయటానికిదేవునికి అవకాశాన్ని ఇస్తే మనం క్రీస్తు సారూప్యం లోకి మార్చబడతామని చెప్పి సరిపుచ్చు కుందాం. పరిశుద్ధపరచబడు విధానంలో "కొనసాగించే విధానం" ఇదే మరియు పరిశుద్ధపరచబడే "ఏకైకవిధానం" కూడా ఇదే. వ్యక్తిగత అభివృద్ధికి క్రైస్తవులు దాసులు కావాలి.

> *పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెనుగాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు. కాబట్టి ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు.*
> *1 థెస్స. 4:7,8*

## స్థితి మరియు ప్రక్రియలో సిద్ధాంతములను కలుపుట

## (Combining the Doctrines in the State and Process)

నీతిమంతులుగా తీర్చబడుట, పరిశుద్ధపరచబడుట అనే ఉపదేశాల ఉమ్మడి ఫలితమే మనకు **వరముగా ఈయబడిన జీవము**. దేవుడు పరిశుద్ధుడు. కాబట్టి, సరియైన రీతిలో లేక

న్యాయమైన విధానంలో ఆయన ప్రవర్తిస్తాడని మనం ఆశిస్తాం. క్రైస్తవులుగ బాహ్య ఆంతర్య విషయములలో మనం పరిశుద్ధులముగాము. మనలో కొన్ని లోపము లున్నవి కావున, న్యాయ విధానములో అన్ని మారులు మనం ప్రవర్తించుట లేదు. మనం పెరిగిన క్రైస్తవులమైన యెడల రెండవమారు జన్మించినప్పటికంటే ఈపాటికి శీలములో మరింత ఎక్కువ పరిశుద్ధత, ప్రవర్తనలో మరింత ఎక్కువ నీతి గలవారమై ఉందుము. ఈ పెరుగుదల పరిశుద్ధపరచబడుట, నీతిమంతులుగ తీర్చబడుట అనే ఉపదేశాల "కొనసాగించె ప్రక్రియ"కు సంబంధించినదే, కాని నేడు ఈ ఘడియ లోనే, ఈ క్షణమే మన తండ్రియైన దేవుని సన్నిధిలో మనం పరిశుద్ధలమును, నీతి మంతులమునై ఉన్నాము. ఈ కార్యక్రమం పరిశుద్ధపరచబడుట, నీతిమంతులుగా తీర్చబడుట అనే ఉపదేశాలకు వేరువేరుగా కూడా ఆరోపింపవచ్చును. మన ప్రవర్తనకు సంబంధించిన బలహీనతల నిమిత్తం నీతిమంతులుగా తీర్చుట అనే బోధ మరియు మన శీలానికి, వ్యక్తిత్వానికి సంబంధించిన లోపాల నిమిత్తం పరిశుద్ధపరచబడుట అనే బోధ మన కోసం పనిచేస్తాయి.

సమస్తము క్రీస్తు ద్వారానే క్రైస్తవుల కోసం జరుగుచున్నది (1 కొరింథీ. 8:6). కృపా ఉపదేశాల వలన మేలు లేకుండా మనంతట మనముగా, వంటరిగా దేవుని యెదుట నిలువ యత్నిస్తే మనకు సమస్య ఉండునని సూచింపబడుచున్నది. యేసు క్రీస్తును బట్టి దేవుని ఉగ్రతతో మనం, తారసిల్ల పని లేదు (రోమా. 5:9). మనయొక్క స్వభావములో, ప్రవర్తనలో లోపాలు ఉండినను, **స్వభావములో పరిశుద్ధులుగను, ప్రవ ర్తనలో నీతిమంతులుగను మనము ఎంచబడుచున్నాము.** నూతన జన్మ చివరి ప్రక్రియ (బాప్తిస్మము)కు ముందే ఈ రెండు ఉపదేశములను మానవుని విశ్వాసం, మారు మనస్సు అనే వాటి ఆధారంగా పనిచేయుటకు ఆరంభిస్తాయి. నిజానికి క్రొత్త జన్మలో మానవుడు నిర్వహించు పాత్రే ఈ ఉపదేశములందు మానవుడు నిర్వర్తించు పాత్రయై వుంది.

ఒక పాపి సువార్త సందేశమును వినినప్పుడు అతడు చూపించే సరియైన ప్రతి స్పందన విశ్వాసం. ఒకవేళ విశ్వాసం వానిలో లేకుంటే నూతన జన్మ ప్రక్రియ అచటనే ఆగిపోతుంది. అంతేకాదు  కొందరి విషయంలో అదెన్నడూ ఆరంభం కాబోదు. ఎందుకంటే, వారు దేవుని వాక్యమును వినరు. క్రొత్త జన్మలో, విశ్వాసం తరువాత ప్రక్రియ అయిన మారుమనస్సులోనికి పాపిని నడిపించటానికి **విశ్వాసము అవసరం.** భౌతిక మరణం లేక యేసు రాకడ పర్యంతం క్రైస్తవజీవితంలో ఒక భాగంగా విశ్వాసం కొనసాగాలి. "మరణము వరకు నమ్మకముగాఉండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదన"ని యేసు చెప్పాడు (ప్రకటన 2:10).

మారుమనస్సు అనేది, నడవడికలో మార్పు కలిగించే మారిన వైఖరి అనబడు తుంది. ఉదాహరణకు - యేసు చెప్పిన ఇద్దరు కుమారులు - ద్రాక్షతోట అనే ఉపమానంలో మొదటి కుమారుడు తండ్రితో "నేను పోను" అని చెప్పి ఆ పిమ్మట మనస్సు మార్చుకొని పోయాడు(మత్తయి 21:30). అలాగే, తిరుగుబాటు స్వభావం గల పాపి క్రొత్త నిబంధనను అంగీకరించుటకు అనగా మారుమనస్సులో దేవుని నీతికి దాసుడవుటకు నిర్ణయించు కొంటాడు. వ్యక్తిగతమైన యిట్టి నిర్ణయాన్ని పాపి గైకొనని యెడల నూతన జన్మ విధానం అక్కడే నిలిచిపోతుంది. అలాగే, క్రైస్తవులమైన మనం మన మనస్సులను మార్చుకొని పరిశుద్ధపరచబడని యెడల పరిశుద్ధుడైన దేవుని చూడలేము.

బాప్తిస్మము తరువాత మనలను పరిశుద్ధులుగాను, నీతిమంతులుగాను చేసిన విశ్వాసము మరియు వైఖరి అనువాటిని, మనకు ప్రకటింపబడిన ఉపదేశ క్రమమునకు హృదయ పూర్వకముగా లోబడక పూర్వమే మనం కలిగి ఉండాలి. క్రొత్తజన్మ ప్రక్రియను సంపూర్ణము చేసేది, మనం బోధింపవలసిన ఒకే ఒక ఉపదేశక్రమం ఇదే. అననీయ పౌలుతో ఇట్లు చెప్పాడు. "...లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసుకొనుము" (అపొ. కార్య. 22:16). క్రీస్తు నందు బహుమానముగా ఇవ్వబడిన జీవమును పొందటానికి నూతన జన్మ, నీతిమంతులుగా తీర్చబడుట మరియు పరిశుద్ధపరచబడుట అనే మూడు ఉపదేశాలు అవశ్యకం, మనం జీవాన్ని కలిగిఉన్నాము, అయితే, ఆ జీవమును మనం ఇంకనూ స్వతంత్రించు కోలేదు. భేదమేమి? మన క్రియలనుబట్టియు, పరిశుద్ధశీలమును బట్టియుకాక ఉపదేశాల్ని బట్టియే ఈ క్షణమందే మనం పరిశుద్ధులమును, నీతిమంతులమునై ఉండటమే ఆ భేదము. రాబోయే ఒక పాఠంలో స్వాస్థ్యమును గూర్చి ఎక్కువగా నేర్చుకొంటాము. కానీ, ఈ పాఠంలో "కాబట్టి, తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్య కార్యము వలన కృపాదానము మనుష్యుల కందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను" అని పౌలు చెప్పిన మాటలలోని భావాన్ని గ్రహించుకొందాం (రోమా. 5:18).

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఉపదేశమంటే ఏమిటి?
2. 1 కొరింథీ. 1:30-31లలో చెప్పబడిన నాలుగు ఉపదేశాల ఫలితమేమిటి?
3. విశ్వాసియైన క్రైస్తవుని కోసం నీతిమంతులుగా తీర్చబడుట అనే ఉపదేశం ఏం చేస్తుంది?
4. వేరువేరుగా కృపా ఉపదేశములన్నీ వివరింపబడగలిగిననూ, అవి పనిచేసే విధానము ఎట్లు అర్థంచేసుకోవలసి వుంది?
5. వివిధమైన బైబిలు సందర్భములలో ప్రయోగింపబడిన విధముగా పరిశుద్ధత అనే మాటను గూర్చిన నీ అవగాహన ఇమ్ము.

6. "కొనసాగింపబడే పరిశుద్ధత" ప్రక్రియ అంటే ఏమిటి? నీ పాయింటును స్థిర పరచడానికి లేఖనములను వరుసగా వ్రాయండి.

7. "పరిశుద్ధులు అనే స్థితి" అంటే ఏమిటి?

8. వెంటనే పరిశుద్ధత కలుగునట్లు చూపే ఉపదేశమునకు మనమెట్లు చేరగలము? నీ జవాబును నిరూపించటానికి వచనములను చూపించండి.

9. మనం పరిశుద్ధులగునట్లు అనుమతించే ఉపదేశంలో క్రైస్తవుని బాధ్యత ఏమి? దేవుని పాత్ర ఏమి?

10. పరిశుద్ధత అను స్థితికి సంబంధించి క్రైస్తవుని పాత్రలోని లక్షణములు ఎప్పుడు ఆరంభమౌతాయి?

11. క్రైస్తవులు ఎప్పుడు పరిశుద్ధులౌతారు?

12. "కొనసాగించే పరిశుద్ధత" ఎప్పుడు ఆరంభమవుతుంది? ఎప్పుడు అంతమ వుతుంది?

13. "కొనసాగించే పరిశుద్ధత" అనే ప్రక్రియ కోసం "పరిశుద్ధులు అనే స్థితి" యొక్క విలువ ఏమైయుంది?

14. వరముగా ఈయబడిన జీవము అనే కృపను అనుగ్రహించటానికి నూతన జన్మ, నీతిమంతులుగ తీర్చబడుట, పరిశుద్ధపరచబడుట అనే ఉపదేశములన్నీ కలసి ఎట్లుపనిచేస్తాయి?

15. యేసుక్రీస్తుపై ఆధారపడునట్లు చేసిన సమస్యను ఇప్పుడు క్రైస్తవులు కలిగి ఉన్నారని చెప్పటంద్వారా వారికేమి అర్థమవుతుంది.

16. ఇద్దరు కుమారులు - ద్రాక్ష తోట అనే ఉపమానం నూతన జన్మలో ఏ ప్రక్రియను ఉదాహరిస్తుంది?

17. ఆరంభించిన తరువాత నూతన జన్మ ప్రక్రియను ఏది ఆపివేస్తుంది? ఎవరి విషయంలో అది మరెన్నడూ ఆరంభం కాబోదు?

18. ఎఫెసీ. 1:4-6 యొక్క సందర్భం ప్రకారం క్రైస్తవులు పరిశుద్ధులూ, నిర్దోషులు ఎలా అయ్యారో వివరించండి.

19. తన కోసం నూతన జన్మను సంపూర్ణం చేస్తే ఏ ఉపదేశ క్రమానికి అపొస్తలుడైన పౌలు విధేయుడయ్యాడు?

20. "బహుమానంగా ఈయబడిన జీవము" అనే మాట విశ్వాసియైన క్రైస్తవుని జీవితమును ఎట్లు బాగుగా వర్ణిస్తుంది?